31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు : 8

## నలుగురి కోసం ఈ గోపన్న...

- 11 ఏళ్ల పాటు దుబాయ్‌లో
- అంతకు ముందే ఆ గ్రాను సర్పంచ్, ఎంపీటీసీగా పని చేసిన అనుభవం
- నలుగురికి సాయం చేసే మంచి మనిషిగా పేరు
- శేష జీవితం గ్రామసేవకే అంకితం



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 12 :** ఇప్పటి బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో పుట్టి పెరిగిన రాజగోపాల్‌రావు ఆ గ్రామంలో ప్రజాప్రతినిధి కావడం.. అప్పటి పరిస్థితులకు

2లో

## "ఈటల" కోట.."కమలా"పూర్ మండలంలో వికసించని "కమలం"

- సొంత గడ్డపై ఈటలకు ఎదురుగాలి
- 21 స్థానాలకు పోటీ.. మూడు చోట్లే గెలుపు..
- స్వయంగా ప్రచారం చేసిన స్పందన కరువు
- బండి ఈటెల వర్గాలు.. ఎవరికి వారే పోటీ..



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 12 :** మొదటి విడత జరిగిన కమలాపూర్ పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు ఎదురు దెబ్బ తగిలింది. సొంత మండలమైన కమలాపూర్ లో 23 గ్రామ పంచాయతీలకు గాను 20 గ్రామాల్లో ఈటల బలపర్చిన అభ్యర్థులను బరిలో నిలబెడితే .... అందులో ఏకంగా 17 చోట్ల ఓటమి చెందారు. కేవలం 3 స్థానాల్లోనే విజయం సాధించారు. "హుజూరాబాద్ గడ్డ ... నా అడ్డా... కమలాపూర్ నన్ను కన్న గడ్డ. ఈ మట్టిలో పుట్టిన బిడ్డను.. ఇది నా కర్మభూమి. నేను నిలబెట్టిన అభ్యర్థులే గెలుస్తారు" అంటూ ఈటల ఇక్కడ ప్రచారం చేశారు. చెప్పినా, బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ తన అనుచరులను బరిలో దింపారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ తోపాటు బీఆర్ఎస్, బీజేపీ అగ్ర నేతలు ఎవరూ పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించలేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం కమలాపూర్ సహా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్కరోజు కూడా ప్రచారం నిర్వహించలేదు. పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తుండటంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడం అనవసరమని వారంతా భావించారు. కానీ ఈటల రాజేందర్ మాత్రం తన అభ్యర్థులందరినీ గెలిపించుకొని తన సత్తా చాటాలని భావించినట్టు తెలుస్తోంది. ఒకవైపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నప్పటికీ... పక్కనపెట్టి కమలాపూర్ మండలంలో గ్రామ గ్రామానికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. ఇంటింటికీ పెళ్లి ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు మద్దతిచ్చే వారికి ఫోన్లు చేసి తను నిలబెట్టిన వాళ్లకే మద్దతివ్వాలని ఈటల వర్గం ఒత్తిడి తెచ్చినట్టు తెలుస్తోంది.

**పారని పాచిక..అగ్ని పరీక్షగా కమలాపూర్..**

ఇక కమలాపూర్ మండల కేంద్రంలో ఎంపీ ఈటల రాజేందర్ తన అభ్యర్థి పబ్బు సతీష్ ను గెలిపించుకునేందుకు విస్తృత ప్రయత్నాలు చేశారు. ఇక్కడ అన్నీ తానై ముందుకు నడిపించారు. సతీష్ ఒకప్పుడు స్థానికంగా పాత్రికేయునిగా పనిచేయడంతో కమలాపూర్ మండలంలోని వివిధ పత్రికలు, ఛానళ్లు, యూ ట్యూబ్ ఛానళ్ల విలేకరులు సైతం సతీష్ పక్షాన అంతర్గతంగా ప్రచారం కూడా నిర్వహించారు. అయినా ఎదురీత తప్పదని తేలడంతో ఈటల రాజేందర్ సోదరుడు భద్రయ్య రాత్రికి రాత్రే బీఆర్ఎస్ కు చెందిన 8 మంది ముఖ్య నేతలతో మంతనాలు జరిపి సతీష్ కు మద్దతిచ్చేలా ప్రయత్నం చేసినట్టు సమాచారం. కమలాపూర్ మండలంలోని మరో మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఉప్పల్ లోనూ ఈటల రాజేందర్ అభ్యర్థి ఓడిపోయారు. ఎన్నికల్లో గెలుపు విశ్వ ప్రయత్నాలు చేసినా, ఆఖరికి సెంటిమెంట్ అస్త్రం ఉపయోగించినా ఫలితం దక్కకపోవడంతో ఈటల రాజేందర్ శిబిరంలో నిరాశ నెలకొంది.

**బండి వర్సెస్ ఈటల!!**

కమలాపూర్ మండలంలో 8 గ్రామాల్లోనే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేశారు. వీరందరికి బీజేపీ జిల్లా, పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ మద్దతు ప్రకటించడంతోపాటు వారి గెలుపుకు అవసరమైన సహాయ సహకారాలు అందించినట్టు తెలుస్తోంది. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాన్ని వివరించారని తెలిసింది. ఈ ఎనిమిది స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు దీటుగా ఈటల రాజేందర్ తన అభ్యర్థులను బరిలో దింపినట్టు సమాచారం. అయినప్పటికీ 2 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. మాదన్నపేట బండి సంజయ్ బలపర్చిన అభ్యర్థి కేవలం 16 ఓట్లతో తేడాతో ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు. గెలిచిన మరో ఇద్దరు అభ్యర్థులు బీజేపీలోకి వచ్చేందుకు పార్టీ జిల్లా నాయకత్వంతో మంతనాలు జరుపుతున్నారు. వీరి

2లో

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతాం

- కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు పట్టం కట్టండి
- పలు గ్రామాల్లో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ప్రచారం



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 12 :** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని, కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు సర్పంచ్ ఎన్నికల్లో పట్టం కట్టాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీర్ పూ ర్ మండలంలోని నర్సింహులపల్లె, కమ్మునూరు, మంగేళ, రేకులపల్లి, కొల్వాయి, తుంగూరు, కండ్లపల్లి గ్రామాల్లో ఆయన కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తానన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను బీర్పూర్ మండలంలోని గెలిపించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. రోళ్లవాగు ప్రాజెక్టుకు డిసెంబర్ ఆఖరులోగా పెట్టర్లను బిగించి రైతులు,గ్రామస్తులకు నీటి గోసలేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.నర్సింహుల పల్లెలో చేర్పూరి నీరజ సుభాష్‌ను గెలిపిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముక్క శంకర్, నాయకులు చిక్కుల రవి, చంద్రయ్య, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రాయపట్నం లిఫ్ట్ సబ్ స్టేషన్

## పరిశీలించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 12 :** ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని గోదావరి వద్ద ఉన్న లిఫ్ట్ కు సంబంధించిన సబ్ స్టేషన్ ట్రాన్స్ ఫార్మర్లోని కాపర్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటనపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి అడ్లూరి రాయపట్నం లిఫ్ట్ ప్రాంతాన్ని స్థానిక మండల నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ తో ఫోన్ ద్వారా సంప్రదించి, దొంగిలించిన కాపర్ స్థానంలో కొత్త సామగ్రి ఏర్పాటు కోసం అవసరమైన నిధులను వారం రోజుల్లో పే విడుదల చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకు లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాములపల్లిలో త్రిముఖ పోటీ

**-గెలుపుపై ముగ్గురి ఆశలు**



(కోరెం సుధాకర్ రెడ్డి, **చురకలు ప్రతినిధి, హుజురాబాద్)** సైదాపూర్ మండలంలో మూడో విడతలో భాగంగా ఈనెల 17న గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.అయితే బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా కందుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నుండి చింతకుంట్ల మల్లా రెడ్డి బీజేపీ రెబెల్ అభ్యర్థిగా అనుమాండ్ల రామ్ రెడ్డి బరిలో నిలిచారు.అయితే కందుల శ్రీనివాస్ రెడ్డి మండల బిజెపి అధ్యక్షునిగా ఉన్నారు.గ్రామంలో 8వార్డులు ఉండగా..584 మంది ఓటర్లున్నారు.ఇందులో పురుషులు 278,మహిళలు 306.కాగా ప్రధాన పోటీ శ్రీనివాస్ రెడ్డి,మల్లా రెడ్డి మద్యే ఉన్నట్లు భావిస్తున్నారు.శ్రీనివాస్ రెడ్డి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గ్రామంలో రెడ్డి సామజిక వర్గం బలంగా ఉంది.ఈ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు చీలిపోయే అవకాశం ఉంది.హుస్నాబాద్ నియోజకవర్గంలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన గ్రామంలో బి ఆర్ ఎస్ నుండి ఎవరూ పోటీకి ముందుకురాకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది.

## "ఈటల" కోట.."కమలా"పూర్ మండలంలో వికసించని "కమలం"

**మొదటి పేజీ తరువాయి...**చేరితే ఈ సంఖ్య 4కు పెరిగే అవకాశం ఉంది.

**మరోసారి ఈటల ప్రచారానికి వచ్చేనా?**

ప్రస్తుతం మొదటి విడత మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. మూడో విడత ఎన్నికలు ఈనెల 17న జరగనున్నాయి. హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట మండలాల్లో ఎన్నికలు మిగిలి ఉన్నాయి. కమలాపూర్ మండలంలో ఎదురుగాలి వీచి నామమాత్ర ఫలితాలే వచ్చిన నేపథ్యంలో ఈ మండలాల్లో ఎన్నికల ప్రచారానికి ఈటెల వస్తారా? లేదా? అన్నది చర్చనీయాంశమైంది. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ బలపరిచిన అభ్యర్థులను కాదని ఈటల తన అభ్యర్థులను బరిలో నిలపడం రాష్ట్రస్థాయిలో చర్చకు దారి తీసింది.

## లలితామాత ఆలయంలో వైభవంగా కుంకుమార్చన



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 12 :** జగిత్యాల రూరల్ మండలం పొలాసలో వెలిసిన 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన సుహాసినిలు మంగళహారతులను సమర్పించారు.ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఫౌండరి ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో విశేష సంఖ్యలో మాతలు పాల్గొని లలితమాత సహస్రనామా పారాయణం గావించి అనంతరం శ్రీ చక్రాలకు సామూహిక కుంకుమ పూజా భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించి అమ్మవారికి ఓడి బియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం శ్రీ లలితా మాత అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.జగిత్యాల పాత్రికేయులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ట్రస్టి సభ్యులు, ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్యలు జగిత్యాల జిల్లా పాత్రికేయుల యూనియన్ ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్లను సన్మానించి తీర్థప్రసాధాలు అందజేసి ఆశీర్వాదించారు.

# నలుగురి కోసం ఈ గోపన్న...



**మొదటి పేజీ తరువాయి...**ఇబ్బంది పడ్డ ఆయన ఎంతో ఆవేదనతో ఊరు విడిచి వెళ్లిపోయారు. కొందరు నాగన్న అంటే, ఇంకొందరి నుండి గోపన్న, కొందరి నుండి బాపు అనే పిలుపు ఉండేది. అలాంటి మంచి మనిషిగా గుర్తింపు పొందిన ఆయన గూర్చి అప్పటి నక్సల్స్ దళానికి తప్పుడు సమాచారం ఇచ్చి రాజగోపాల్ రావును ఇబ్బందులు పెట్టారని తుంగూర్ వాసులు తెలిపారు. అయితే ఆయన మాత్రం వాటిని పట్టించుకోకుండా తన గ్రామస్తులకు తోచిన రీతిలో సాయం అందించారని చెబుతున్నారు. అప్పటి సారంగాపూర్ మండలంలోని తుంగూర్ గ్రామ సర్పంచ్ గా 1987 నుండి ఏడేళ్ల పాటు అభివృద్ధి చేశారు. ఆ తర్వాత తుంగూర్ ఎంపిటిసిగా ఎన్నికై అప్పుడు కొందరు సృష్టించిన ఇబ్బందుల దృష్ట్యా గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. ఆ తర్వాత కూడా ఊరు మీద ఉన్నా ప్రేమతో అభివృద్ధి కార్యక్రమలలో తనకు తోచిన సహకారం అందిస్తున్నారు. తాను గ్రామ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో లేకపోయిన అభివృద్ధిలో తన వంతు బాధ్యత నిర్వహించారని, గ్రామంలోని రెండు స్కూల్లకు స్థలం ఇవ్వడం, గుడి కోసం స్థలం ఇవ్వడం జరిగిందని పలువురు గ్రామస్తులు అతని సేవలు కొనియాడారు. ప్రస్తుతం గల్ఫ్ నుండి తమ ఊరికి తిరిగి రావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో మళ్లీ రాజగోపాలరావు విజయం సాధించి తీరుతారని, ఆయన చేసిన సేవలకు తిరిగి గుర్తుగా ఆయనను గెలిపించుకుంటామని ఊరు ఊరంతా శపథం చేస్తుంది. ఉద్యమం బలంగా ఉన్న ఆనాడు కూడా స్వార్థపరులు కొందరు ఇచ్చిన తప్పుడు సమాచారంతో ఊరికి సేవ చేసే నుంచి వాడిని దూరం చేసుకున్నామని, తుంగూర్ ఓటర్లు అంటున్నారు. ఐతే గ్రామాభివృద్ధి కోసం లక్ష్యం ఉన్నా పనులు చేయలేక ఎంపిటిసి గా ఉండి దేశం కాని దేశానికి వెళ్ళిపోయారు. తిరిగి గత కొన్నేళ్లుగా ఊరు అభివృధి లక్ష్యంగా తన శేష జీవితం గ్రామానికి అంకితం చేయాలని గ్రామ సర్పంచ్గా పోటీ చేస్తున్నారు. ఊరి కోసం మంచి పనులు చేస్తున్న వారిని ఆదర్శంగా తమ కడుపులో పెట్టుకుని చూసుకుంటారని, రాజగోపాల్ రావు ఎన్నికల ప్రచారంలో కనిపిస్తున్న తీరు చూస్తే అర్థం అవుతోంది. తుంగూర్ కు నుంచిచేయాలనే తపనతో పోటీ చేస్తున్నట్లు రాజగోపాల్ రావు స్పష్టం చేశారు. కన్నతల్లి లాంటి గ్రామానికి అంతో ఇంతో చేయాలన్న ఆలోచన మళ్లీ మొద లైందని, అందుకే ఈ సారి ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో సర్పంచ్గా బరిలో నిలిచారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసర మైతే తన జేబు నుంచి డబ్బులు వెచ్చించే శక్తి కూడా ఉందని, మూడు దశాబ్దాలు రాజకీయలకు దూరంగా ఉన్నా, సర్పంచ్ పదవిని జనరల్గా రిజర్వేషన్ కేటాయించడంతో ఊరికి తన వంతు అభివృద్ధి చేయాలని తిరిగి రాజకీయాల్లో వచ్చిన తర్వాత మిత్రులు, గ్రామస్తుల సహకారంతో బరిలో నిలిచానని, పాత తరం వారే కాకుండా, ఈ తరం వారి అభిమానం కూడా అందుకుంటున్నారు. రాజగోపాల్ రావు హయాంలో తుంగూర్ గ్రామంలో బతుకమ్మ వాగు వద్ద బ్రిడ్జి, మాలగూడెం లో కరెంట్ స్తంభాలు, వీధి దీపాలు, గొల్ల గూడెం సైడ్ మురికి కాలువ నిర్మాణం, హరిజన వాడలో అర్హులకు ఇళ్లస్థలాలు, ఇంటింటికి కరెంట్ సౌకర్యం, బీడీ కార్మికులకు 20 ఇండ్లు, అన్ని వాడల సైడ్ డ్రైనేజి, 7వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్కూల్ అప్ గ్రేడేషన్, పశువుల దావాఖాన మంజూరు, కందెనకుంట నాయకపు వాడలో ఇండ్ల మంజూరు, గొల్ల వాడలో పోచమ్మ గుడి నిర్మాణం, తను సర్పంచ్ కాక ముందు ఉరికి నాలుగు వైపులా రోడ్లు ఊరిలోకి రావాలంటే నీటిని దాటి రావాల్సి ఉండేదని, వెంటనే నాలుగు వైపులా రోడ్డు రిపేర్ అవసరం, అయినా చోట డ్రైనేజి రోడ్ నిర్మాణం రాజగోపాల్ రావు హయాంలో జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# తెలుగు సినీ పరిశ్రమకు డి.వి.ఎస్. రాజు ఎనలేని సేవలు

**-డిసెంబర్ 13...డాట్ల వెంకట సూర్యనారాయణ రాజు జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**



డాట్ల వెంకట సూర్యనారాయణ రాజు (డి.వి.ఎస్. రాజు) తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన ఒక ప్రఖ్యాత నిర్మాత, విజనరీ వ్యాపారవేత్త, తెలుగు సినీ పరిశ్రమకు మార్గదర్శకులు. డి.వి.ఎస్. రాజు 1928 డిసెంబర్ 13న ఆంధ్ర ప్రదేశ్లో తూర్పుగోదావరి జిల్లా అల్లవరంలో జన్మించారు. చిన్నప్పటి నుండే ఆయనకు సినిమాలపై ఉన్న మక్కువే ఆయనను సినీ రంగంలోకి నడిపించింది.తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్కు తరలించడంలో కీలక పాత్ర.అప్పట్లో తెలుగు సినిమాల ప్రధాన కేంద్రం మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)గా ఉండేది. అయితే తెలుగు సినిమాలకు ప్రత్యేకతను చాటేందుకు, తెలుగు సంస్కృతి ప్రతిబింబించేందుకు హైదరాబాద్ ఒక ముఖ్యమైన స్థలం అని డి.వి.ఎస్. రాజు భావించారు. దీంతో తెలుగు చిత్ర పరిశ్రమను మద్రాస్ నుండి హైదరాబాద్కు తరలించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ నిర్ణయం తరువాతి కాలంలో తెలుగు సినీ రంగాన్ని కొత్త ఎత్తులకు చేర్చింది.

**సినీ జీవిత ప్రారంభం**

ఆదిలో ప్రముఖ నిర్మాతల వద్ద సహాయకుడిగా పని చేసిన డి.వి.ఎస్. రాజు, అటు తరువాత 1960లలో తన స్వంత చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగా తొలి అడుగులు వేశారు. ఆయన నిర్మించిన సినిమాలు తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచు కున్నాయి. సప్తపది, సంకల్పం వంటి సినిమాలు ఆయన సృజనాత్మకతకు, సినిమాటిక్ విజన్కు ప్రతీకలుగా నిలిచాయి. వీటిలో సప్తపది సినిమా ఆయన ప్రతిభను, సాంకేతికతను విస్తరించడంలో కీలక పాత్ర పోషించింది.విజయవంతమైన చిత్రాలు... సప్తపది: ఇది డి.వి.ఎస్. రాజు నిర్మించిన అత్యంత ప్రఖ్యాత చిత్రం, ఇది ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ పొందింది. సంకల్పం: ఈ చిత్రం కూడా విజయవంతమై తెలుగు చలనచిత్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందింది. తీన్మార్ మరియు జగన్మోహిని వంటి చిత్రాలు ఆయనకు మరింత పేరును తెచ్చాయి.

**పరిశ్రమలో పాత్ర**

డివిఎస్ రాజు ఇండియన్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్కు అధ్యక్షులుగా కూడా వ్యవహరించారు. ఆయన పరిశ్రమలో ఉన్న సాంకేతికత, నాణ్యత పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. తెలుగు చిత్ర పరిశ్రమను అంతర్జాతీయ స్థాయికి చేర్చడంలో డి.వి.ఎస్. రాజు పాత్ర అగ్రగణ్యమైనది.

**అవార్డులు, గౌరవాలు**

భారత ప్రభుత్వం ఆయనకు కల్పించిన అత్యున్నత గౌరవమైన పద్మశ్రీ అవార్డు ఆయన కృషికి ప్రతీక. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తింపుగా నంది అవార్డును అందించింది. సినీ రంగానికి చేసిన కృషికి గుర్తింపుగా ఫిల్మ్ఫేర్ అవార్డును కూడా అందుకున్నారు.తెలుగు చలనచిత్ర రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య అవార్డును ఆయనకు ప్రదానం చేశారు.

**డి.వి.ఎస్. రాజు సేవలు**

హైదరాబాద్లో తెలుగు సినీ పరిశ్రమను స్థాపించడంలో అభివృద్ధి పరచడంలో ఆయన చేసిన కృషి నేటికీ నిలిచి వుంది. ఆయన చలనచిత్ర రంగానికి పెట్టిన సాంకేతిక మద్దతు, ప్రమాణాలకు పెట్టిన పునాదులు పరిశ్రమకు అత్యంత విలువైనవి. ఫిల్మ్ నగర్ అభివృద్ధి చెందడానికి ఆయన తీసుకున్న చర్యల వల్ల హైదరాబాద్ భారతదేశంలో అతిపెద్ద సినీ నగరాలలో ఒకటిగా నిలిచింది.డాట్ల వెంకట సూర్యనారాయణ రాజు తెలుగు సినీ పరిశ్రమలో ఒక ప్రతిష్టాత్మకమైన వ్యక్తిగా స్థిరపడ్డారు. ఆయన కృషి లేకుండా తెలుగు సినీ రంగం ప్రస్తుత స్థాయికి చేరుకునే అవకాశం చాలా తక్కువ. ఆయన జీవితం, కృషి నేటికీ కొత్త తరాల సినీ అభిమానులకు, నటీనటులకు, మరియు సాంకేతిక నిపుణులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఇబ్రహింపట్నం మండలంలో కొత్త ఉప సర్పంచులు వీరే



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామా ల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రశాంతంగా ముగిశాయి.మండలం లో 78.13 శాంతం ఓటీంగ్ జరిగింది .మండలంలోని గ్రామలలో బర్దిపుర్ గ్రామ ఉపసర్పంచ్‌గా భింకర్ అఖిల్, ములరాంపుర్ గ్రామ ఉపసర్పంచ్‌గా పందిరి నర్సయ్య, వేములకుర్తి గ్రామ ఉపసర్పంచ్‌గా బర్మ మల్లయ్య,ఎర్దండీ ఉపసర్పంచ్‌గా తెడ్డు రాజరెడ్డి, ఇబ్రహిం పట్నం ఉపసర్పంచ్‌గా నాంపల్లి రమేష్, ఫకిర్ కోండపుర్ ఉపసర్పంచ్‌గా గుంటి పుష్ప,యామపుర్ ఉపసర్పంచ్‌గా దామెర లావణ్య, కేశాపుర్ ఉపసర్పంచ్ గా బజన్నోల శ్రీధర్,కోజన్ కోత్తుర్ ఉపసర్పంచ్‌గా మాట శ్రీలత,గోదుర్ ఉపసర్పంచ్‌గా ఓంకారి లక్ష్మణ్, వర్షకోండ ఉపసర్పంచ్‌గా తుమ్మల జయ,డబ్బ ఉపసర్పంచ్ గా రాపెల్లీ మహేష్, తిమ్మపుర్ ఉపసర్పంచ్ గా ముక్కెర సతిష్ యాదవ్, అమ్మకపేట్ ఉపసర్పంచ్ గా మొరుపాక సురేష్, కోమటికోండాపుర్ ఉపసర్పంచ్‌గా రెబ్బటీ సాగర్ యాదవ్,ఎర్రాపుర్ ఉపసర్పంచ్‌గా మాలవత్ వసంత్ రావు ,తిమ్మపుర్ తండ ఉపసర్పంచ్‌గా గుగ్ల వత్ శిరిషలను అయా గ్రామలకు చెందిన వార్డుల సభ్యులు ఎనుకోగ వారికి రిటర్నింగ్ అదికారులు నియమక పత్రలు అందచేశారు.గ్రామలలో విజయెత్సవ రాలిలు నిర్వహించి, సర్పంచ్ ,ఉపసర్పంచ్, వార్డుల సభ్యులను పలువురు శాలువలతో పులామాలలతో ఘణంగ సన్మానించారు.

# ఘనంగా నూతన గ్రామ సర్పంచులకు సన్మానం

## -ప్రతిపక్షాలు ఎన్నో ప్రలోభాలు పెట్టినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు



**చురకలు ప్రతినిధి కోరుట్ల డిసెంబర్ 12 :** కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్ లో, కోరుట్ల పట్టణ-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం ఆధ్వర్యంలో, ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కాంగ్రెస్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ విచ్చేశారు. వీరు అందరూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కండువాలు కప్పి, శాలువాలు వేసి సన్మానం చేశారు.78 గ్రామాలలో 44 గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని 78 గ్రామాల్లో 44 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది అన్నారు.కోరుట్ల మండలం: తిమ్మాయి పల్లి, అయిలాపూర్,కల్లూరు,ధర్మారం, వెంకటాపూర్,చిన్న మెట్పల్లి, మోహన్ రావుపేట మెట్పల్లి మండలం: వెల్లుల్ల, బండలింగాపూర్,రామ లచ్చక్కపేట, జగ్గాసాగర్ మల్లాపూర్ మండలం:పాత దామరాజ్ పల్లి, గోధూర్, శ్రీరాంపూర్, వాల్గొండ తండా, నడికొత్త ధామరాజు పల్లిఇబ్రహీంపట్నం మండలం: పకీర్ కొండాపూర్, వేముల కుర్తి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విజయాలు సాధించిం దన్నారు.అభివృద్ధి - సంక్షేమమే కాంగ్రెస్ గెలుపుకు కారణంజనగణనలో ప్రతిచోటా కనిపించిన ప్రధాన కారణాలు:కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రభావంవేంపేటలో ఎల్లమ్మ గుడి రోడ్డు నిర్మాణం అనేక గ్రామాల్లో కుల సంఘ భవనాలకు నిధుల మంజూరు ఇవే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించడానికి ప్రధాన కారణమని ఆయన తెలిపారు.గ్రామాల వారీగా విశేష విజయాలు గోధూర్ గ్రామం: కాంగ్రెస్ అభ్యర్థి 1800 ఓట్ల భారీ మెజారిటీతో విజయం.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇంత భారీ మెజారిటీ అరుదని నర్సింగరావు చెప్పారు.వేంపేట గ్రామం:ప్రత్యర్థులు ఎంత ఖర్చు చేసినా,కాంగ్రెస్ అభ్యర్థి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సేవలపైనే గెలిచారని అన్నారు. తిమ్మయ్యపల్లి:బీఆర్ఎస్ పార్టీ తల్లి-కూతుళ్ల మధ్య చిచ్చుపెట్టినా, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించారని వివరించారు.అయిలాపూర్:జనరల్ స్థానంలో BC అభ్యర్థి రామకృష్ణ 570 ఓట్ల మెజారిటీతో గెలిచారని పేర్కొన్నారు.ముత్యంపేట & పకీర్ కొండాపూర్:30 ఏళ్ల తరువాత గ్రామంలో కాంగ్రెస్ అధికారం సాధించడమే అభివృద్ధి-సంక్షేమానికి నిదర్శనం అన్నారు.అహంకారం - అధికారం నిలవవు సర్పంచులు ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలనీ, అహంకారం అధికారాన్ని కాపాడలేదని, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లి పరిష్కారం చేయడమే ప్రజాప్రతినిధుల ధ్యేయమని నర్సింగరావు సూచించారు. జువ్వాడి కృష్ణారావు వ్యాఖ్యలు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వెల్లుల గ్రామంలో నూతన సర్పంచ్ అభివృద్ధి పట్ల అంకిత భావం వల్లే ప్రతిపక్షాలు ఎంత ప్రలోభాలు పెట్టినా విజయం సాధించారన్నారు.వేంపేటలో కూడా అభ్యర్థి సేవాభావం వల్లే సునాయాసంగా విజయాన్ని సాధించారని తెలిపారు.ప్రతి గ్రామ సర్పంచ్ అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు.రాబోయే జడ్పిటిసి,ఎంపీటీసీ,మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తిరుమల గంగాధర్ కొంతం రాజం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల అధ్యక్షులు నూతన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీర్పూర్ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## -గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 12 :** బీర్పూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ అన్నారు. శు క్రవారం గ్రామంలోని వివిధ వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేస్తూ గ్రామ సర్పంచ్గా గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అపరిష్కృత సమస్యలు చాలా ఉన్నాయని, గ్రామంలోని ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం,డ్రైనేజీల నిర్మాణం చేపడు తామన్నారు.గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు.

# ఎండపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**చురకలు విలేకరి ఎండపల్లి డిసెంబర్12 :** ఎండపల్లి మండల కేంద్రంలో జరగనున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ లెవల్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐలతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన వీధులు, కాలనీ ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల వద్ద గస్తీ నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ శాంతి భద్రతల పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు.ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం, అవాంఛనీయ సంఘటనలను నివారించడం, పోలింగ్ రోజున ప్రశాంత వాతావరణం నెలకొల్పడం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. 3వ విడత పోలింగ్ సందర్భంగా ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని భద్రతా చర్యలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సర్కిల్‌కు చెందిన పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జి.పి.ఎఫ్ పై వడ్డీ రేటు వెంటనే ప్రకటించాలి

## -ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్



**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 12 :** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి మినహాయించ బడుతున్న సాధారణ భవిష్య నిధి (జిపిఎఫ్) పై వడ్డీ రేటు వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జగిత్యాల జిల్లా శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గారికి మెయిల్ ద్వారా వినతి పత్రం సమర్పించినట్టు ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు బైరం హరికిరణ్,పాలెపు శివరామకృష్ణ తెలిపారు.జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇంతవరకు కేవలం 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే వడ్డీ రేటు ప్రకటించడం వల్ల 2023 తర్వాత జిపిఎఫ్ స్లిప్పులు జనరేట్ కాకపోవడం వల్ల ఉద్యోగి భవన నిర్మాణ నిమిత్తం,పిల్లల చదువుల,పెళ్లిళ్ల నిమిత్తం పార్ట్ ఫైనల్స్ బిల్లు లు క్లెయిమ్ చేసుకోలేక పోతున్నారని,లోన్ కూడా తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్డ్ అయిన వారి యొక్క ఫైనల్ పేమెంట్స్ పూర్తిగా ఆగిపోవడం వల్ల వారు కూడా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఉద్యోగి జీతభత్యాల నుంచి మినహాయించు కుంటున్న సొమ్ము పై ఉద్యోగికి ఎలాంటి హక్కు,స్వేచ్ఛ లేకుండా పోవడం అత్యంత దారుణం అన్నారు. 2023బి24, 2024బి25 ఆర్థిక సంవత్సరాలకు గానూ వెంటనే వడ్డీ రేటు ప్రకటించాలని,జిపిఎఫ్ స్లిప్పులు అప్డేట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# ఇబ్రహింపట్నం మండలంలో కొత్త సర్పంచులు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రశాంతంగా ముగిశాయి.మండలం లో 78.13 శాంతం ఓటీంగ్ జరిగింది. మండలంలోనికానుగంటీ లాస్య (బీఆర్ ఎస్) సర్పంచ్ ములరాంపుర్ ,కనుక నాగేష్ (కాంగ్రెస్) సర్పంచ్ యామపుర్ ,తోట రమేష్ (కాంగ్రెస్) సర్పంచ్ ఫకిర్ కోండపుర్, సంఘం అమృత (బిఆర్ ఎస్) సర్పంచ్ బర్దిపుర్,మెగవత్ లత (బిఆర్ ఎస్) సర్పంచ్ తిమ్మపుర్ తండ, భోనగిరి స్వాతి (బిఆర్ ఎస్) సర్పంచ్ కేశాపుర్,తోగరి రచన (స్వసంత్ర ) సర్పంచ్ ఎర్రాపుర్ ,చల్ల రక్షిత ( కాంగ్రెస్) సర్పంచ్ కోజన్ కోత్తుర్,కాశిరెడ్డి బస్కార్ రెడ్డి (కాంగ్రెస్)సర్పంచ్ అమ్మకపేట్, కల్లెడ గంగాధర్ ( టిఆర్ ఎస్) సర్పంచ్ ఎర్దండి,బండి రాజేష్ (కాంగ్రెస్) సర్పంచ్ గోదుర్,పుప్పాల లక్ష్మీ (బిఆర్ ఎస్) సర్పంచ్ డబ్బ,తరి రామనుజం (కాంగ్రెస్) సర్పంచ్ వేములకుర్తి,బద్దం గోఫి (బిఆర్ ఎస్)సర్పంచ్ ఇబ్రహింపట్నం ,పోనుగంటి వెంకటి (కాంగ్రెస్) సర్పంచ్ వర్షకోండ,బస శ్రావణ్ (కాంగ్రెస్) సర్పంచ్ తిమ్మపుర్,కోప్పెల పద్మజ (కాంగ్రెస్) సర్పంచ్ కోమటికోండాపుర్, గెలుపోందిన వారికి రిటర్నింగ్ అదికారులు నియమకపత్రలు అందచేశారు. గ్రామలలో విజయెత్సవ రాలిలు జరిగాయి.గెలుపొందిన సర్పంచ్ లను పలువురు ఘణంగ సన్మానించారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

### -ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు ప్రవచన నిధి సనాతన ధర్మ సవ్యసాచి డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి నిర్వహించబడుతున్న మహాభారత ప్రవచన మహా యజ్ఞం కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ మహాభారతంలోని ధార్మిక తాత్విక రహస్యాలను తెలియజేసే అద్భుత ప్రవచన కార్యక్రమాన్ని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పండితులు బచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి జగిత్యాల పట్టణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహాభారత ప్రవచనాల ద్వారా నేటి జీవితానికి అవసరమైన అనేక సందేశాలను జీవిత సత్యాలు జీవి మనుగడకు సంబంధించిన విషయాలను తెలియజేస్తాయన్నారు. తింటే గారలే తినాలి.. వింటే భారతమే వినాలి అన్న ఆర్యోక్తిని అనుసరించి భగవదనుగ్రహం ధర్మానురక్తి గల ప్రతి ఒక్కరూ ఈ ప్రవచనాలు విని తరించాల్సింది కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ సూర్యం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకు బత్తిని శ్రీనివాస్, దూరిశెట్టి మమత, సింగం పద్మ, మామిడాల కవిత, జగదాలయ ఆధ్యాత్మిక బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన








**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 12 :** కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎన్నికల పై అవగాహన కల్పిస్తూ సాధారణ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామిక విలువలను పెంపొందించడం లక్ష్యంగా పాఠశాల నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు సక్రమంగా తమ ఓట్లు వేశారు. సాధారణ ఎన్నికల ఎలా నిర్వహిస్తారో అదే విధంగా ఎన్నికలు జరిపారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గత రెండు రోజులుగా ప్రచారం నిర్వహించి విద్యార్థులను తమవైపు ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు జరగగా (చెన్నోజి సమన్వి ) విజయం సాధించినట్లుగా ప్రకటించారు. విజేతను పాఠశాల కరస్పాండెంట్ చిలువేరి శ్యాంసుందర్, ప్రిన్సిపాల్ నాగ శ్వేత లు అభినందించారు.

# ఎన్నికల నేపథ్యంలో వెల్గటూర్‌లో పోలీస్ కవాతు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 12 :**

ఎన్నికల నేపత్యంలో జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధర్మపురి సీఐ శ్రీ రాంన ర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవా రం పోలీస్ కవాతు నిర్వహించా రు.ప్రజలు శాంతియుత వాతా వరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల పరిస్థితుల పర్యవేక్షణ కోసం జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగి త్యాల డీఎస్పీ రఘు చందర్ మార్గదర్శకంలో పోలీసులు అధికారులు భద్రతా దళాలతో కలిసి పోలీస్ కవాతు చేపట్టిన ట్లు, ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియో గించుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘి స్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ కవాతు లో వెల్గటూర్ ఎస్సైఉదయ్ కుమార్,గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, బుగ్గారం ఎస్సై సతీష్ , ధర్మపురి ఎస్సై జి మహేష్, ధర్మపురి ఎస్సై 2 రవీందర్ కుమార్ ధర్మపురి సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు




చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 12 : విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ జగిత్యాల జిల్లా స్థాయి పోటీల్లో వెల్గటూర్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 4గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాం డెంట్ బిడారి సతీష్ తెలిపారు. ఈ పోటిల్లో జిల్లా నుంచి 30 పాఠశాలలు పాల్గొనగా 26 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచగా అందులో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపడంతో ఆయన అభినందించారు. అబాకస్ లో విద్యార్థులకు శిక్షణ నిచ్చిన ట్రైనర్ సురేందర్, ఉపా

## గెలుపుబాటలో నర్సింహులపల్లె సర్పంచ్ అభ్యర్థి సృజన



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 12 :** బీర్పూర్ మండలంలోని నర్సింహులపల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థి సృజన గెలుపుబాటలో పయనిస్తున్నారు. శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించగా గ్రామస్తులు ఆమెకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన తాను గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామ సర్పంచ్గా బరిలో ఉన్నానన్నారు. ప్రజలకు సేవ చేయగానికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, గ్రామంలో వివిధ వార్డుల్లో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల్లో జరుపుకోవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 12 :** గ్రామాల్లో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకునేలా ప్రజలు సహకరించాలని ధర్మపురి సీఐ ఎలపాటి రాంనర్సింహారెడ్డి అన్నారు. ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు జగిత్యాల డీఎస్పి రఘుచందర్ సూచనలతో ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి నేతృత్వంలో ధర్మపురి ఎస్ఐ మహేష్, సర్కిల్ ఎస్ఐలు, సిబ్బందితో కలిసి నేరేళ్ళ, రాయపట్నం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని, ఓటర్లందరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్, గొల్లపల్లి ఎస్ఐ కృష్ణాసాగర్ రెడ్డి, బుగ్గారం సతీష్, ధర్మపురి రెండవ ఎస్ఐ రవీందర్ కుమార్, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓడిన ప్రజలకు సేవ చేస్తాను



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ డిసెంబర్ 12 :** ఓడినా ప్రజలకు సేవ చేస్తాను అని సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పేర్కొన్నారు.సుందరం ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోకుల్ నగర్‌కు చెందిన గోపు మల్లేష్ కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి సహకారం తో 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది సుభాష్ నగర్కు చెందిన మల్యాల అనసూర్య కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి సహకారంతో 25కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు,కుర్మ సంగం అధ్యక్షులు గోపు మహేందర్, దండె తిరుపతి,చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్,నర్సింగం, రమేష్,అక్షిత్,హర్ష వర్ధన్,శశి కుమార్,పొన్నం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తా**
**-నర్సక్క పేట మార్పు కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**
**-సర్పంచ్ అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి**




**చురకలు విలేఖరి,ఇల్లంతకుంట, డిసెంబర్, 12 :** మండలం నర్సక్కపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా,మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆ గ్రామ సర్పంచి అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముగిసిన నేపథ్యంలో నర్సక్క పేట గ్రామంలో బోల్ల రజిత రామచంద్ర రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి,బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బోల్ల రజిత రామ చంద్రారెడ్డి కోరారు. పట్టభద్రురాలైన తనకు గ్రామ సమస్యలపై అవగాహన ఉందని, గ్రామ అభివృద్ధి,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని రజిత తెలిపారు.సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొనసాగుతానని తెలిపారు .ప్రధానంగా రక్షిత మంచినీరు,అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులు,మురికి కాలువలు ,వీధి దీపాలు,సెంట్రల్ లైటింగ్,చెత్త కోసం డంపు యార్డ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్,స్మశాన వాటిక, అంగన్వాడి సెంటర్, ప్రజా ఆరోగ్య కేంద్రం,ఓపెన్ జిమ్,క్రీడా ప్రాంగణం వంటి మౌలిక వసతుల ఏర్పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె హామీ ఇచ్చారు.అన్ని వర్గాల ప్రజలు, యువకులు, రైతులు, మహిళలు, వికలాంగులు,వృద్ధులు, నిరుపేద కుటుంబాలు,విద్యార్థులకు కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.గ్రామంలోని వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం,ఆయా కుల వృత్తుల ఉపాధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో,రుణాలు ఇప్పించడానికి,ఆయా కులాల ప్రజలను ఆదుకోవడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు,నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ఉపాధి మార్గాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా,ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు,ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మండలంలోనే నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని బోల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి ,ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, 14వ తేదీ ఆదివారం రోజున జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు (క్రమ సంఖ్య 3) కు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బోల్ల రజిత రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా గ్రామ ఓటర్లను కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న మట్ట వెంకటేశ్వర రెడ్డి

**- అభివృద్ధి చెందాలంటే వెంకటేశ్వర్ రెడ్డి గెలవాలి**
**- గ్రామ ప్రజలే నా బలం**
**- మండల సర్పంచ్ అభ్యర్థిగా వెంకటేశ్వర రెడ్డి**
**- స్పానర్ గుర్తుకు ఓటెయ్యండి**



**చురకలు విలేఖరి, ముస్తాబాద్, డిసెంబర్ 12 :** మండలం మేజర్ గ్రామపంచాయతీ బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మట్ట వెంకటేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయనకు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు.గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం.అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు.స్పానార్( పాన) గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గతంలో సర్పంచ్ గ గెలిచి ప్రతి వాడాలో చెక్కు చెదారని రోడ్లు,వాటర్ ట్యాంక్లు నిర్మాణం,బస్టాండ్ నిర్మాణం,నీటికి కరువు సమయంలో గ్రామ ప్రజల ఆరిగోసలు పడుతుంటే ఇబ్బందిని చూసి తట్టుకోలేక తన సొంత పొలాన్ని ఎండబెట్టి నీటినందించి కరువును తీర్చినానని, ఇంటింటికి నల్ల కలెక్షన్ అందించానని,ఎలాంటి పదవులు ఆశించలేదని,ఊరు సమస్య తన సమస్యగా భావించిన వ్యక్తిగా,అనుభవం ఉన్నా వ్యక్తిగా తనను మరోసారి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ముస్తాబాద్ మండలాన్ని జిల్లాలో ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ముస్తాబాద్ మండల ప్రజలు మరోసారి తనకు అవకాశాన్ని ఇచ్చి చూడాలని కోరారు.

## అధికారంలో ఎవరున్నా

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నాధ్యేయం

**-ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఆశీర్వదించండి**
**-ఇందుర్తి సర్పంచ్ అభ్యర్థి కూన లెనిన్ మల్లన్న విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి, చిగురుమామిడి డిసెంబర్ 12 :** ఇందుర్తి గ్రామాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయాలన్నదే తమ ముందున్న ప్రథమ లక్షమని, సీపీఐ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కూన లెనిన్ మల్లన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందుర్తి గ్రామంలో లేడిపర్స్ (హ్యాండ్ బ్యాగ్) గుర్తు పై ఓటు వేయాలని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇందుర్తిలో ఇంటింటి ప్రచారం రసవత్తరంగా సాగు తుంది.గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన ముందున్న లక్ష్యమని, పార్టీలతో సంబంధం లేకుండా అందర్నీ కనుక్కొని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి లేడిపర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో తన భార్య కూన శోభారాణి జడ్పిటిసిగా ఉండి చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాల తో ప్రజలు సీపీఐ పార్టీకి అండగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్న వారి వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇందుర్తి గ్రామాన్ని ఆదర్శమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. కూన లెనిన్ మల్లన్న శుక్రవారం ప్రచారం చివరి రోజు కావడంతో ఇందుర్తి గ్రామంలో తీసిన ర్యాలీ పెద్ద ఎత్తున విజయవంతమైంది.



# స్లేట్ హైస్కూల్లో మాక్ ఎన్నికలు



**చురకలు విలేఖరి, జగిత్యాల , డిసెంబర్, 12 :** జగిత్యాల జిల్లా కేంద్రం మిషన్ కాంపౌండ్‌లో గల స్లేట్ హైస్కూల్లో శుక్రవారం నాడు మాక్ ఎన్నికల నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు మాకు ఎన్నికల ప్రక్రియ తెలియజేశారు. ఎన్నికల ప్రకటన,నామినేషన్ల దాకాలు, నామినేషన్ల పరిశీలన,ఓటింగ్ ఫలితాలు ఇలా ప్రజాస్వామ్య పాలనకు ఓటు హక్కు అనేది ఎంత ప్రాధాన్యమో తెలియజేశారు.తదనంతరం ప్రధానోపాధ్యా యురాలు స్వప్న మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను,విశిష్టతను, వీటితోపాటు ప్రజాస్వామ్య విలువలను హక్కులను తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి రాజ్యలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వెలిచాల రాజేందర్ రావ్ ఆశీస్సులు తీసుకున్న ఫకీర్ పేట సర్పంచ్



**చురకలు విలేఖరి,కరీంనగర్ రూరల్, డిసెంబర్, 12 :** మండలం ఫకీర్ పేట్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బొద్దుల విజయలక్ష్మి - లక్ష్మి నారాయణ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ఆశీస్సులు అందుకున్నారు.సర్పంచ్‌గా గెలిచిన విజయలక్ష్మి లక్ష్మీనారాయణ ను రాజేందర్ అభినందించారు.శాలువాతో సత్కరించారు.గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని రాజేందర్రావు వారికి సూచించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామ ఉప సర్పంచ్‌గా గెలుపొందిన బొనగిరి హన్మంత రావు వెలిచాల రాజేందర్ రావు కలిశారు.ఈ సందర్భంగా రాజేందర్ రావ్ హనుమంతరావు అభినందించి శాలువా తో సత్కరించారు.

# సమద్ నవాబ్ కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 12 :** ఇటీవల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ సమధ్ నవాబ్ మృతి చెందగా, శుక్రవారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు.మంచి వ్యక్తిత్వం గల సమద్ నవాబు ఆకస్మిక మృతి తనను బాధించిందని రాజేందర్రావు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేస్తున్న సమద్ నవాబు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అధైర్య పడవద్దని తాను ఎల్లవేళలా అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు రాజేందర్ రావు భరోసా ఇచ్చారు.

# సీఎం ఆదేశాల మేరకు కరీంనగర్లో కాంగ్రెస్ గ్రాఫ్ పెంచుతున్న

**-సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు కాలుకు బల్పం కట్టుకొని తిరిగాను**

**-వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి, కరీంనగర్ డిసెంబర్, 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం గ్రౌండ్‌లోనే ఉంటూ పార్టీ గ్రాఫును మరింత పెంచుతున్నానని ఇందుకు నిదర్శనం సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు.సర్పంచుల అభ్యర్థుల విజయంతో మరింత రెట్టింపు పైన ఉత్సాహంతో రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్లుగా గెలిపించేందుకు తాను స్వయంగా కాళ్లకు బల్పం కట్టుకొని తిరిగానని ఇందుకు తిరుగులేని విజయం సాధించామని తెలిపారు.శుక్రవారం కరీంనగర్లోని మైత్రి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఇది ప్రతి ఎన్నికల్లో బట్టబయలు అవుతున్నదని ఆరోపించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒకరికొకరు సహకరించు కుంటున్నారని ఆరోపించారు.వారి ఆగడాల వల్లే కరీంనగర్లో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలోనే వాటికి అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు.కరీంనగర్ నియోజక వర్గంలో గ్రానైట్ పరిశ్రమ గ్రానైట్ క్వారీ ఇసుక మాఫియాతో కలిసి బీఆర్ఎస్ బిజెపి నేతలు ఒక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు. ఈ తతాంగం అనేక ఏండ్ల నుంచి కొనసాగుతున్నదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఏళ్ల నుంచి విచ్చలవిడిగా ఎన్నికల్లో కోట్లాది రూపాలు కుమ్మరిస్తూ ఖర్చు అభ్యర్థులను సంతలో పశువులనుకున్నట్లు కొనడం జరుగుతుందని ఆరోపించారు.వారి ఆగడాల వల్ల గ్రామాలు చిన్న భిన్నమయ్యాయి అని మండిపడ్డారు. బిజెపి బీఆర్ఎస్ నుంచి కేవలం 9 మంది అభ్యర్థులే గెలిచారని తెలిపారు. వారి చీకటి ఒప్పందం సర్పంచ్ ఎన్నికల్లో మరోసారి బట్టబయలైందని ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఇసుక మైనింగ్ గ్రానైట్ మాఫియాతో కలిసి ఒక ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని కోట్లాది రూపాయలు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఆగడాలకు తెగబడ్డారని మండిపడ్డారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రధాన గ్రామాల్లో బీఆర్ఎస్ పోటీలో ఉన్న చోట బిజెపి అభ్యర్థులు పోటీ చేయలేదని బిజెపి అభ్యర్థులు పోటీ చేసిన చోట బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేయలేదని పేర్కొన్నారు. నామ మాత్రంగా పోటీలో ఉన్నచోట ఇరు పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఒకరికొకరు సహకరించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలాల్లో ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఐదుగురు సర్పంచులుగా గెలిచారని బిజెపి నుంచి నలుగురు అభ్యర్థులు గెలిచారని తెలిపారు. కాజీపూర్ కమాన్పూరు నగునూరు మొగ్దుంపూర్ గ్రామాల్లో అసలు బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో లేరని ఆరోపించారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలోనే గత 10ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రాతి నిధ్యం లేని గ్రామాల్లో సర్పంచులుగా గెలిచి రికార్డు సృష్టించామని తెలిపారు. రికార్డు బ్రేక్ చేసి 11 మంది అభ్యర్థుల ను సర్పంచులుగా గెలిపించుకున్నామని, తాను ముందుండి వారినీ గెలిపించానని తెలిపారు. రాబోయే రోజుల్లో వారి టిఆర్ఎస్ బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ మరింత పెంచడానికి కరీంనగర్ నియోజక వర్గంలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తానని రాజేందర్రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ లోనే ఉండి గ్రౌండ్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారని ఆయన ఆదేశాల మేరకు ముందుకెళ్తున్నారని తెలిపారు. రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించేలా ముందుండి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి కరీంనగర్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని చెప్పారని ఎమ్మెల్యే ఎన్నికల్లో కొట్లాడాలని స్పష్టం చేశారని పేర్కొన్నారు.మేయర్గా జడ్పీ చైర్మన్గా పోటీ చేసే ఛాన్సే లేదని ఆ అవకాశం యువతకు ఇస్తామని తెలిపారు.కరీంనగర్ రూరల్ కొత్తపల్లి మండలాల్లో తహేర్ కొండాపూర్ బహదూరా?న్పేట,దుబ్బ పల్లి చేగుర్తి నల్లకుంటపల్లి జూబ్లీ నగర్ ఫకీర్ పేట ఎల్లబోతారం చర్ల బూత్కూరు చామన పల్లి ఎలగందుల గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారని వీరి గెలుపు కోసం రాత్రింబవళ్లు అహర్నిశలు కష్టపడ్డానని రాజేందర్ రావు తెలిపారు. ఈ విజయంతో మరింత రెట్టింపు పైన ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు.గత పది సంవత్సరాలుగా గ్రామాల్లో కాంగ్రెస్కు ఎలాంటి ప్రాతినిధ్యం లేదని కాంగ్రెస్ గ్రాఫును రోజురోజుకు పెంచుతూ సర్పంచ్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించామని పేర్కొన్నారు.11మంది సర్పంచులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు అనంతల రమేష్ పాల్గొన్నారు.కరీంనగర్ నియోజక వర్గంలో రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులకు ప్రజలకు వెన్నుదన్నుగా అండగా ధైర్యంగా ఉంటానని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు టిఆర్ఎస్ బిజెపి ఆగడాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని రాజేందర్ రావు సూచించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ పాల్గొన్నారు.

## గెలిచిన సర్పంచులను సన్మానించిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12 :** కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలం లోని గ్రామాలలో గెలిచిన సర్పంచ్ ల వద్దకే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వయంగా వెళ్లి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గత పది రోజులుగా ఎప్పటికప్పుడు వారి గెలుపుకోసం పాటుపడడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసే విధంగా కృషి చేసి సుడా నిధుల ద్వారా చేస్తున్న అభివృద్ధితో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి వారి గెలుపుకు సహకరించిన సుడా చైర్మన్ కు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచులతో పాటు ఇతర సర్పంచులను సైతం కలిసి వారిని శాలువాతో సత్కరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.సుడా చైర్మన్ సన్మానం చేసిన వారిలో బోగొండ అయిలయ్య చామన్ పల్లి,కూర నరేష్ రెడ్డి చర్లభూత్కూర్, మోతె ప్రశాంత్ రెడ్డి దుబ్బపల్లి,గుర్రం సంధ్య తిరుపతి బహదూర్ ఖాన్ పేట్,బొద్దుల విజయలక్ష్మి ఫకీర్ పేట్,భాషవెని సరోజన మల్లేశం చేగుర్తి,వడ్లూరి అంజయ్య నల్లగుంట పల్లి,ఆకుల యాదగిరి తహర్ కొండాపూర్.

## కందుగులలో ఉత్కంఠ రేపుతున్న పంచాయతీ వార్





**-బరిలో బెల్లి రాజయ్య, నూరుల్లా, మహేష్**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి,హుజురాబాద్)**

హుజురాబాద్ మండలంలో మరో ముఖ్యమైన గ్రామపంచాయతీ కందుగుల. ఇదే గ్రామానికి చెందిన దివంగత పడిదం బక్కారెడ్డి గతంలో సర్పంచిగా, ఎంపిటిసిగా, జెడ్పిటిసిగా, సింగిల్ విండో అధ్యక్షునిగా పనిచేసారు. గ్రామంలో పది వార్డులు, 2357 మంది ఓటర్లున్నారు. 1128 పురుషులు కాగా.. 1229 మహిళలు. ఇక్కడ మూడు పార్టీల నుండి అభ్యర్థులు బరిలో ఉన్నారు. బి ఆర్ ఎస్ నుండి విశ్రాంత ఉపాధ్యాయుడు బెల్లి రాజయ్య, కాంగ్రెస్ నుండి మహమ్మద్ నూరుల్లా, బి జె పి నుండి ముప్పు మహేష్ బరిలో ఉన్నారు. మరో అభ్యర్థి నేదురు మొగిలి కూడా పోటీ చేస్తున్నారు. అభ్యర్థులంతా ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పంచాయతీ పోరు ఇక్కడ ఉత్కంఠను రేపుతోంది. అన్ని పార్టీలకు గెలుపు ఇక్కడ ముఖ్యమైనదిగా మారింది.

## బాల్ వివాహ్ ముక్త్ భారత్‌పై అవగాహన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 12 :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని మండల సమైక్య మీటింగ్ నందు మరియు ముత్తారంమరియు అడవి శ్రీరాంపూర్ గ్రామాలలో అలీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రంలోని మహిళా సంఘ సభ్యులకు బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వివరిస్తూ అమ్మాయికి 18 సంవత్సరాలు మరియు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తిగా నిండకముందు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలను గురించి మరియు బాల్య వివాహాలను అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళల కోసం పనిచేసే హెల్ప్ లైన్ నెంబర్ 181 సఖి సేవల గురించి మరియు పోక్సో చట్టం లింగ సమానత్వం, బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత మరియు మత్తు పదార్థాల ప్రభావ అంశం మరియు దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 గురించి వివరించడం జరిగింది.14567, 112, మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎం స్వరూప రాణి, మండల సమైక్య అధ్యక్షురాలు, నశాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్, ఎస్ హెచ్ జి ఎస్ శంకర్ కి ఏమైంది పాల్గొన్నారు.

## నిబంధన విరుద్ధంగా ఇంటర్ అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేట్ కళాశాలలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 12 :** కరీంనగర్ పట్టణంలోని కార్పొరేట్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియను గత రెండు నెలల నుండి యదేచ్చగా తీసుకుంటున్న ఇంటర్మీడియట్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ముందస్తు అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించిన దానిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియకముందే రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ ప్రక్రియను కొనసాగిస్తున్న అధికారులు ఆ కళాశాల వైపు కన్నెత్తి చూడడం లేదు ఓ అధికార పార్టీకి సంబంధించిన కార్పొరేట్ కళాశాల యజమాన్యం ముందస్తు అడ్మిషన్ల ప్రవేశ పరీక్ష ఇప్పటికే దాదాపు అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసిన ఎవరైనా ఫిర్యాదు చేసిన అధికార పార్టీ నాయకుడు కనుక ఆ ఫిర్యాదును ఇంటర్మీడియట్ అధికారులు చేతివాటంతో తుంగలో తొక్కుతున్నారు అలాగే అధికార పార్టీ నాయకుడు తన కళాశాల మనగడ కోసం ఇతర కళాశాలపై తన అనుచరులతో తప్పుడు ఫిర్యాదు లు సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించాలని మరియు అనేక కార్యక్రమాలు చేపిస్తున్నారు కేవలం తన కళాశాలకు మాత్రమే అడ్మిషన్లు రావాలని ఇతర కళాశాలలను తొక్కి పెట్టాలని తన అనుచరులతో అనేక ఫిర్యాదు చేపిస్తు_న్నారు ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు మేల్కొని ముందస్తు అడ్మిషన్ చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ బీసీ సంక్షేమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపుర్ సబ్‌స్టేషన్ మరమత్తుల దృశ్య ఉదయం 10:00 గంటల నుండి 12:30 గంటల వరకు ఉంటుంది. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుదని ఇబ్రహీంపట్నం ఎఇ సతిష్ శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం మరమ్మతులు జరిగె సమయం లో ఈ సబ్‌స్టేషన్ పరిదిలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించలనీ ఎఇ కోరారు.

# ఇందుర్తిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తా**
**-మార్పు కోసం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**
**-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చింతపూల నరేందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి,చిగురుమామిడి, డిసెంబర్, 12 :** రాష్ట్ర మంత్రి వర్ణం ప్రభాకర్ సహాయ సహకారాలతో ఇందుర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ,మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థి చింతపూల నరేందర్ పటేల్ స్పష్టం చేశారు.రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ఇందుర్తి లో గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కలిసి నరేందర్ భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి కత్తెర గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.పట్టభద్రురాలైన తనకు గ్రామ సమస్యలపై అవగాహన ఉందని,గ్రామ అభివృద్ధి,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని తెలిపారు.సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొనసాగు తానని తెలిపారు. ప్రధానం గా రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు,ప్రధాన రహ దారులు, మురికి కాలువలు,వీధి దీపాలు,సెంట్రల్ లైటింగ్,చెత్త కోసం డంపు యార్డ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్,స్మశాన వాటిక,అంగన్వాడి సెంటర్,ప్రజా ఆరోగ్య కేంద్రం,ఓపెన్ జిమ్, క్రీడా ప్రాంగణం వంటి మౌలిక వసతుల ఏర్పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె హామీ ఇచ్చారు.అన్ని వర్గాల ప్రజలు,యువకులు, రైతులు, మహిళలు ,వికలాంగులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలు,విద్యార్థులకు కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలు అం దించి ఆదుకోవ డానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం,ఆయా కుల వృత్తుల ఉపాధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో,రుణాలు ఇప్పించడానికి,ఆయా కులాల ప్రజలను ఆదుకోవడానికి తగిన సహాయ సహ కారాలు అందిస్తానని తెలిపారు.అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ఉపాధి మార్గాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీలకు అతీతంగా, ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు,ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మండలం లోనే ఇందుర్తి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని నరేందర్ స్పష్టం చేశారు. రేపు జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి,ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నరేందర్ గ్రామ ఓటర్లను కోరారు.

# ఓబీసీ రిజర్వేషన్లపై ప్రైవేట్ బిల్లుకు మద్దతు ఇవ్వండి

**-ఎన్డీఏ ఇండియా కూటమి ఎంపీలకు విజ్ఞప్తి**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 12 :**

ఓ బి సి రిజర్వేషన్ల సాధనలో భాగంగా టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రామచంద్ర రాజ్య సభలో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లుకు మద్దతుగా ఇండియా కూటమి ఎన్ డి ఏ ఎంపీలను కలిసి ప్రవేటు బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నా రాయణ తో పాటు మనోజ్ గౌడ్ కోమటిపల్లి రాజేందర్ నర్సింగోజు శ్రీనివాస్ లు తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు ఓబీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా శుక్ర వారం న్యూఢిల్లీలో పలువురు పార్ల మెంటు సభ్యులను కలిసిన వారిలో గడ్డం వంశీకృష్ణ ఆర్య కృష్ణయ్య అంబికా లక్ష్మీనారాయణ వీర మస్తాన్రావు వద్దిరాజు రామచంద్రరాజు పార్థసారథి పాక సత్యనారాయణ నాగరాజు లను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో చట్టం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు దేశ జనాభాలో 80 కోట్ల పై పడగలిగిన 80 కోట్ల పైబడి ఓబీసీ జనాభాకు మంత్రిత్వ శాఖ లేకపోవడం సోషనీయమని వారు పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఆవశ్యకతపై పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు.బిసి రిజర్వేషన్ల సాధనలో 42 శాతం అమలు కాకపోవడం పై కలత చెంది సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానాన్ని పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు పార్లమెంటు సభ్యులు సహకరిస్తే దేశంలో ఓబీసీ ఉద్యమం ఉధృతంగా మారి మరో సంపూర్ణ బీసీ విప్లవం రానున్నదని పార్లమెంటు సభ్యులు వివరించినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేయండి

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 12 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని గ్రామాలలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థులకు సూచించారు. మండలంలోని పెగడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థి మాదారపు సంధ్య - కరుణాకర్ రావు పెగడపల్లి గ్రామంలో నిర్వహి స్తున్న ఎన్నికల ప్రచార తీరుపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం చర్చించారు.అదే విధంగా మండలం లోని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి ఎన్నికల ప్రచారంపై చర్చించారు.అనంతరం పెగడపల్లి మండలంలోని దీకొండ గ్రామానికి చెందిన తడగొండ రమేష్ తల్లి సుగుణ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కమాన్‌పూర్ మండల సర్పంచులు, ఉప సర్పంచ్‌లు వీరే





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 12 :** కమాన్‌పూర్ మండలంలో 9 గ్రామపంచాయతీలో జరిగిన ఎన్నికల్లో సర్పంచులు ఉప సర్పంచ్ల వివరాలు ఇలా ఉన్నాయి. సర్పంచులు షీలారపు మల్లయ్య (గొల్లపల్లి) కాంగ్రెస్ బొంగోని సదయ్య (పేరా పల్లి) కాంగ్రెస్ పల్లె మాధవి (పెంచికలపేట) బిఆర్ఎస్ జంగిలి పోచాలు (గుండారం) ఇండిపెండెంట్ పోనగంటి కుమార్ (నాగారం) కాంగ్రెస్ పోల్ దాసరి వనిత (జూలపల్లి) బి.ఆర్.ఎస్ బంగారు కల్యాణి (సిద్ది పల్లె) కాంగ్రెస్ గుమ్మడి శ్రీనివాస్ (రొంపి కుంట) కాంగ్రెస్ రంగు సత్యనారాయణ (కమాన్ పూర్) కాంగ్రెస్.గెలుపొందారు. అలాగే ఉపసర్పంచ్‌లురొంపికుంట - ముత్యం శ్యాంసుందర్ గౌడ్ జూలపల్లి- గడ్డం రాజమహేందర్ గుండారం- అంబీర్ రాజేందర్ పేంచికల్ పేట- చొప్పరి శేఖర్,పేరపల్లి- ఎరుకల పల్లవి,గొల్లపల్లి- అర్కుటి సౌందర్య,సిద్దిపల్లె- కొత్తపల్లి సతీష్,కమాన్‌పూర్- ఎండీ రఫీక్ సోహెల్ ఉప సర్పంచ్‌లుగా ఎంపికయ్యారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు

**-5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం**
**-కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 12 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు మరియు శంకరపట్నం మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.ఈ ఉత్తర్వులు 12-12-2025 శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ: 14-12-2025 ఆదివారం రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# "ఆరోగ్య సంరక్షణ హక్కులపై అవగాహన"

**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 12 :** అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో శుక్రవారం రోజున కరీంనగర్‌లోని ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో విస్తృత ఆరోగ్య సంరక్షణ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.సామాన్య ప్రజలకు,ముఖ్యంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, సందర్శిస్తున్న వారికి, ఆరోగ్య సంరక్షణ హక్కులు,ప్రభుత్వ ఉచిత ఆరోగ్య పథకాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ అన్నారు.ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటు



లో ఉండటం ఒక ప్రాథమిక హక్కు అని స్పష్టం చేశారు. పేదరికం, లింగ వివక్ష లేదా మరే ఇతర కారణాల వల్ల ఆరోగ్య సేవలు అందకుండా పోకూడదని,అటువంటి వారికి న్యాయ సహాయం అందించడానికి లీగల్ న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి వాటిని పొందే విధానం గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా ఉచితంగా లభించే వైద్య సేవలు, ఆర్థిక సహాయం , మందుల వివరాలను తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లల సంరక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించే రోగులకు, వారి సహాయకులకు అవసరం ఉన్న న్యాయపరమైన సహాయం అందించేందుకు "హెల్త్‌కేర్ లీగల్ ఎయిడ్ క్లినిక్" అందుబాటులో ఉందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ హక్కుల పూర్తి సమాచారాన్ని ఆసుపత్రికి వచ్చే లబ్ధిదారులు తెలుసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ జీ. విరారెడ్డి తెలియజేశారు. ఎం.సి.హెచ్ లో అందజేస్తున్న ఆరోగ్య స్కీములను ఆసుపత్రి ఆర్ ఎం ఓ నవీన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు టీబిఆఫీసర్ రవీందర్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ప్యానెల్ న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, యస్.వి.ఆర్. కృష్ణ, పెరుక రంగయ్య పటేల్, పారాలీగల్ వాలంటీర్లు గజ్జెల రవీందర్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాల్లో

# చెరగని ముద్ర తేళ్ల లక్ష్మీకాంతమ్మ

**డిసెంబర్ 13....తేళ్ల లక్ష్మీకాంతమ్మ వర్ధంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**

తేళ్ల లక్ష్మీకాంతమ్మ... ఈ పేరు ఈ తరం తెలుగు వారికి అంతగా తెలియక పోవచ్చు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆరున్నర దశాబ్దాల క్రితం లోకసభకు ఎన్నికై...నెహ్రూ, శాస్త్రి లాంటి నాటి కాంగ్రెస్ అగ్ర నాయకుల అభిమానాన్ని చూరగొని,తర్వాత ఇందిరా గాంధీ, పి.వి. నరసింహా రావు లాంటి ప్రధానులకు చేరువై,మహిళా పక్షపాతిగా పేరెన్నిక గన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ డిపాజిట్ రాని,ఒకనాటి కమ్యునిస్టు కంచుకోట అయిన ఖమ్మం నుండి లోక సభకు పోటీ చేసి తొలి విజయం నమోదు చేసి, అదే ఊపులో మరో రెండు సార్లు విజయ దుందుభి మోగించి కాంగ్రెస్ జెండాను రెపరెప లాడించిన రికార్డు ఆమెదే. ఆమె రాజకీయ ఆరంగేట్రం ఎలా జరిగింది అంటే...1957లో తనకు ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని కాంగ్రెస్ పార్టీని అడిగిన సందర్భంలో ఆమె భర్త ఒక ప్రభుత్వ అధికారి అయిన కారణం తో, ఆమెకు టికెట్ నిరాకరించారు.తాను ముందుగా భారత పౌరురాలినని, తర్వాతే అధికారి భార్యనని వాదించి, లాల్ బహదూర్ శాస్త్రిని మెప్పించి ఒప్పించి ఖమ్మం లోకసభ స్థాన టికెట్ పొందారు. అసలు కాంగ్రెస్ కు అంతకుముందు డిపాజిట్లు కూడా దక్కని సీటులో ఆమె పోటీ చేయడం, గెలవడం ఏమిటని చర్చల నేపథ్యంలో అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తి, ఔరా అనిపించి ఆ సీటులో గెలిచి చూపించారు తేళ్ల లక్ష్మీకాంతమ్మ. 1957, 1962, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లోనూ లక్ష్మీకాంతమ్మ వరుసగా మూడుసార్లు ఖమ్మం ఎంపీగా గెలిచారు. నెహ్రూ ప్రభు త్వంలో పార్లమెంటు కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా పని చేశారు. అలాగే ఆమె తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించి, అప్పటిదాకా సివిల్స్ లో మహిళ లకు ప్రవేశం లేని స్థితిలో, ఇందిరా గాంధీని ఒప్పించి సివిల్స్ లో మహిళ లకు అవకాశం లభించేలా చేశారు. మహిళలకు సమాన ఆస్తి హక్కు కోసం పార్లమెంటులో అనేక సార్లు మాట్లాడారు. 1972లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యురాలిగా మహిళలు, యువకులకు ఎక్కువ టిక్కెట్లు వచ్చేలా కృషి చేశారు.తెలంగాణ రాష్ట్రానికి చెందినతేళ్ల లక్ష్మీకాంతమ్మ 1924, జూలై 16న జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ లోని కమ్మ భూస్వా ముల కుటుంబానికి చెందిన వెంకట్ రెడ్డి - మంగమ్మ దంప తులకు జన్మించారు. 5వ తరగతి వరకు కర్నూలులో చదివి, గుడివాడలో ఎస్ఎస్ఎల్సీ, ఇంటర్మీడియట్ మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో, మచిలీ పట్నంలో బిఏ, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం నుండి 1971లో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఏ పట్టా పొందారు.ఆమె 1944, నవంబరు 1న అనంతపురం జిల్లా అటవీ అధికారి టి.వి.సుబ్బారావును వివాహం చేసుకున్నారు.లక్ష్మీకాంతమ్మ ఖమ్మం నియోజక వర్గం నుండి 1957లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికై,ఆ తర్వాత 1962లో,ఆ తర్వాత ఖమ్మం లోకసభ నియోజక వర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎన్నికై 1977వరకు లోక్‌సభలో ఖమ్మంకు ప్రాతినిధ్యం వహించారు.1967లో పార్లమెంటు బృందంలో సభ్యురాలిగా ఆస్ట్రేలియా పర్యటించారు.1978లో జనతా పార్టీ తరఫున హైదరాబాదు నగరంలోని హిమాయత్‌నగర్ శాసనసభా నియోజకవర్గం నుండి గెలుపొందారు.ఆమె తెలుగులో ప్రగతి పథంలో మహిళలు అనే పుస్తకాన్ని, ఆంగ్లంలో కో-ఆపరేషన్ టుడే అండ్ టుమారో అనే పుస్తకాల్ని ప్రచురించారు.దివంగత రాష్ట్రపతి వి.వి.గిరి. ఇందిరా గాంధీకి ఆమెతో ఉండిన సాన్నిహిత్యం దృష్ట్యా,ఎన్నిసార్లు అడిగినా కేంద్ర మంత్రి పదవి స్వీకరించ లేదని, ఒక దశలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఇందిరా గాంధీ ప్రతిపాదించినా,ఆమె అంగీక రించక,మేధావి,అనుభవజ్ఞుడు అయిన పీవీ అయితేనే బాగుం టుందని చెప్పారని, పీవీ నరసింహా రావు ముఖ్య మంత్రి కావడానికి లక్ష్మీ కాంతమ్మ ఒక విధంగా కారణమని ఆ రోజుల్లో చెప్పుకునే వారు.

# మంచితనానికి మారుపేరు "వార్త మల్లన్న"

**-కట్కూరి మల్లా రెడ్డితోనే రాజపల్లి అభివృద్ధి**

**-ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**

**-మల్లారెడ్డికి మద్దతుగా బండ ప్రచారం**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం రాజపల్లిలో బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కట్కూరి మల్లా రెడ్డితోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని,అయన మానవత్వానికి,మంచితనానికి చిరునామా అని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం అయన రాజపల్లిలో మల్లా రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ నెల 17 న జరిగే ఎన్నికల్లో మల్లారెడ్డి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.మల్లారెడ్డి డబ్బులకు ఆశపడే వ్యక్తి కాదని,అభివృద్ధి విషయంలో ఉత్సాహం చూపే వ్యక్తి అని, సుదీర్ఘ కాలంగా ప్రభుత్వ అధికారిగా, వ్యాపారవేత్తగా పేరుప్రఖ్యా తులు గడించారని తెలిపారు.మల్లారెడ్డిది మచ్చలేని వ్యకిత్వమని,రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి,ప్రతి ఓటరుకు అండగా నిలబడతారని అన్నారు. ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డితో మల్లారెడ్డికి మంచి అనుబంధం ఉందని,రాబోయే కాలంలో నిధులు తెచ్చి అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం నాడు కేసీఆర్ నాయకత్వంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చిందని బండ శ్రీనివాస్ గుర్తు



చేసారు.నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో స్మశాన వాటికలు, మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,డంపు యార్డులు, క్రీడామైదానాలు, హరితహారం వంటి కార్యక్రమాలు అమలు చేసిందని తెలిపారు. గ్రామాలకు కొత్తకళ కేసీఆర్ తీసుకువచ్చారని, అలాగే సిసిరోడ్లు, డ్రైనేజీలు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి చూపించారని వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మలారెడ్డికి మద్దతుగా గ్రామంలో పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వర్దినేని రవీందర్ రావు (క్రషర్), రావుల రాజలింగా రెడ్డి, కేశిరెడ్డి నరసింహా రెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

**-జిల్లా మహా సభల పోస్టర్ ఆవిష్కరణ**

**చురకలు విలేఖరి,ఖమ్మం,డిసెంబర్ 12 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈనెల 14వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్, నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈనెల 9న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన ఫెడరేషన్ జిల్లా సన్నాహక సమావేశంలో ఈ మేరకు



నిర్ణయం తీసుకోడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ మహాసభ జరుగుతుందని, జిల్లా లోని జర్నలిస్టులందరూ పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేసి జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేయడానికి నూతన నాయకత్వ ఎన్నిక కోసం జిల్లా మహాసభ జరుగుతుందని తెలిపారు. ఫెడరేషన్ సంఘాన్ని స్థాపించి, గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేసి, జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న మామిడి సోమయ్య కు టీడబ్ల్యూజేఎఫ్ తో ఎటువంటి సంబంధం లేదని అనడం అవివేకమని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరని వారన్నారు. సంఘాన్ని ఒక పార్టీకి, ఒక పత్రికకు పరిమితం చేయాలని చూస్తున్నదెవరో, జర్నలిస్టులందరి పక్షం ఉండాలంటున్నదెవరో జర్నలిస్టులే గ్రహిస్తున్నారని, సంఘాన్ని తమ స్వప్రయోజనాలకు జేబు సంస్థగా వాడుకుంటున్నారని విమర్శించారు. సంఘం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల రెండేళ్ల కాలపరిమితి ముగిసి చాలా కాలమైందని, అన్ని కమిటీలు రద్దయినట్లు గత నెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ప్రకటించినప్పటికీ కొందరు ఇంకా తమ పదవులను అనుభవిస్తూ, తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు బహిరంగ ప్రచారం జరుగుతుందని, ఇప్పటికీ వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తుందని, టీడబ్ల్యూజేఎఫ్ మహాసభల పేరుతో వసూళ్ళకు వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, జిల్లా కమిటీ ఏర్పాటు, హెల్త్ స్కీమ్ ప్రమాద బీమా ఏర్పాటు, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ-హక్కులు, తదితరఅంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, ఆయా రంగాల ప్రముఖులు, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపు నిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, కందరబోయిన, కృష్ణ, ఉపేందర్, శ్రీధర్, షకీల్, నజీర్, స్వర్ణ , అఖిల్, ప్రణయ్, హేమంత్, కాశి, శశి, శివకుమార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.